భక్తజన సంద్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం

బోయకొండ(చౌడేపల్లి), మే 11 ప్రభాతవార్త

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ ఆలయం భక్తులతో నిండింది. ఆదివారం కొండ దినం కావడం, వేసవి సెలవులతో రాష్ట్రం నుంచి కాకుండా కర్ణాటక, తమిళ నాడు తదితర ప్రాంతాల వారు తరలి రావడంతో యాత్రీకుల రద్దీ అధికమైంది. ఉదయాన్నే వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేషాభిషేకం అలంకరణ గావించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం ఆలయ అర్చక, అధికార, సిబ్బంది భక్తులకు సేవలందించారు.

కన్నుల పండువగా అమ్మవారి వసంతోత్సవం

- మే 12న స్వర్ణ రథోత్సవం

తిరుచానూరు, మే 11, ప్రభాత వార్త : తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వివిధ రకాల పుష్పాలతో వసంతోత్సవం కన్నుల పండుగగా చేపట్టారు. సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అమ్మవారి ఉత్సవర్లను ఆలయం నుండి శుక్రవారపు తోటకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. తర్వాత స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పసుపు, కుంకుమ, పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. తర్వాత అమ్మవారు తిరిచ్చిపై తిరుమాడవీధులలో భక్తులని కటాక్షించారు. అర్చకులు బాబు స్వామి, డిప్యూటీ గోవింద రాజన్, సూపర్డెంట్ రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుభాస్కర్, సుబ్బరాయుడు, ఏవీఎస్ఓ సతీష్ పాల్గొన్నారు.

బ్రహ్మాండ నాయకుని

బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం

నారాయణవనం, మే 11 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా నారాయణవనం పుణ్యక్షేత్రంలో వెలసిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ దైవంగా విరాజిల్లుతున్న పద్మావతీదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆదివారం ఉదయం 10కు గంటల మీన లగ్నంలో వేదపండితులు వేదమంత్రాలను వినిపించి ధ్వజారోహణం ఘనంగా చేశారు. అంతకుముందు శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరుని తిరుచ్చివాహనంపై అధిరోహించి గ్రామపుర వీధుల్లో భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. అమ్మవారుతో కలిసి శ్రీవారు ఊరేగించే సమయంలో సేనాధిపతి కూడా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో శ్రీవారిని మేల్కొల్పారు. తర్వాత నిత్యకట్ల, మొదటి గంట, భేరితాడనము నిర్వహించారు. ధ్వజారోహణం జరిగిన తర్వాత శ్రీదేవి,భూదేవి, సమేత కల్యాణ వేంకటేశ్వరునికి ఘనంగా స్నపన తిరుమంజనం చేశారు. సాయంత్రం 6నుంచి7 గంటల వరకు ఊంజల్‌మండపంలో ఊ ంజల్‌సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి సేవలో తరించారు. రాత్రి 7గంటలకు శ్రీవారు పెద్దశేషవాహనాన్ని అధిరోహించి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, కోలాటం, చెక్కభజనల నడుమ నగర వీధుల్లో ఊరేగారు.కార్యక్రమంలో డిప్యూటీఇఓ నాగరత్న, ఎఇఓ రవి, ఇఇ మల్లికార్జున ప్రసాద్, డివైఇఇ భాస్కర్, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితంఇన్స్పెక్టర్ భరత్, సివిల్ ఇంజనీర్ గురుప్రసాద్, వివిధ శాఖల టిటిడిఅధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

"బాబు"మార్కు పదవులు!

"తుడ" పగ్గాలు దివాకరుడుకే... -రాష్ట్ర పచ్చదనం సుందరీకరణ ఛైర్మన్‌గా సుగుణమ్మ... -హస్తకళల ఛైర్మన్‌గా డాక్టర్ పసుపులేటి

తిరుపతి,మే 11ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనదైనశైలిలో నామినేటెడ్‌పదవులు పందేరం చేస్తూ, పార్టీని నమ్ముకున్న నేతలకు మొండిచేయే చూపుతున్నాడనడానికి తాజాగా ప్రకటించిన నామినేటెడ్‌పదవులు భర్తీతో టిడిపి సీనియర్‌నేతలకు అవగతమైంది. మూడు నాలుగు దశాబ్దాలుగా పార్టీయే ప్రాణంగా భావించి ,పార్టీ జెండా మోస్తూ వస్తున్న నేతలను కరింపాకులా వాడుకుంటూ పదవులు ఇవ్వడంలో పక్కనపెట్టారనేది ఇప్పుడు చంద్రబాబు సొంత జిల్లానేతల్లో అంతర్మథనం, ఆవేదన వ్యక్తమవుతోంది. పార్టీలో మొన్నమొన్న చేరినవారికి ప్రాధాన్యతనిస్తూ ఎన్టీరామారావు పార్టీని స్థాపించినప్పటినుండి పార్టీలో క్రియశీలక సభ్యులుగా ఉంటున్న ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఎందరో సీనియర్ నేతలు ఇప్పుడు ఆయనకు గుర్తుకురాలేదనే అసహనంతో ఉన్నారు. ఇందుకు తాజాగా ఆదివారం రాత్రి ప్రకటించిన 22మంది నామినేటెడ్ పదవుల భర్తీలో తిరుపతి మాజీ ఎమ్మెల్యే ఎం.సుగుణమ్మకు రాష్ట్ర పచ్చదనం సుందరీకరణ ఛైర్మన్‌గా అవకాశం కల్పించారు. ఇక చంద్రగిరి నియోజకవర్గంకు చెందిన రియల్టర్, సేవాకార్యక్రమాలు చేపడుతున్న డాలర్స్ దివాకర్‌రెడ్డికి ఎంతో ప్రాధాన్యత ఉన్న తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడ) ఛైర్మన్‌గా నియమించారు. ఈయన గతంలో కొంతకాలం వైసిపికి సన్నిహితంగా 2020-21లో మెలిగారు.అప్పట్లోనే ఆయన్ను గత చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి రాజకీయంగా ఎదగనీయకుండా అణగదొక్కేశారు. దీంతో ఆయన రెండేళ్ళు రాజకీయాలకు దూరంగా ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ వచ్చాడు. అనూహ్యంగా 2024 ఎన్నికలకు ముందు ఆయన టిడిపి కండువా వేసుకున్నారు. ఆ ఏడాది చంద్రగిరి ఎమ్మెల్యే సీటు ఆశించినా అదృష్టం కలిసి రాలేదు. ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయన టిడిపిలోనే కొనసాగుతున్నారు. గత పదినెలలుగా సిఎం చంద్రబాబు, మంత్రి యువనేత నారా లోకేశ్ తిరుపతి,చిత్తూరు జిల్లాల పర్యటనకు వచ్చినపుడు వారిని కలవడం, తనదైన రీతిలో స్వాగతం పలికి స్థానిక పరిస్థితులు చర్చించడం చేస్తూ ఉన్నారు. ఈ దరిమిలా దివాకర్‌రెడ్డికి ఎంతో ప్రాధాన్యత ఉన్న తుడ ఛైర్మన్ పదవి దక్కింది. ఇక 2024 ఎన్నికల్లో కూటమి పార్టీలతో కలసి పోటీచేసిన నేపథ్యంలో తిరుపతిలో వైద్యవృత్తికి అంకితమైన డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌కు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పదవి దక్కింది. ఆయన గతంలో 2008లో సినీనటుడు చిరంజీవి పిఆర్‌పిని స్థాపించడంతో అప్పట్లో ఆ పార్టీ తరపున ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. ఆ తరువాత ఆయన 2015లో పిఆర్‌పి తరపున అంటకాగడంతో

అప్పట్లోనే ఆయనకు టిటిడి బోర్డు సభ్యుడుగా అవకాశం లభించింది. ఆ తరువాత కొంతకాలానికి రాజకీయంగా దూరంగా ఉన్నా తదనంతరం జనసేన పార్టీ తరపున డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ దైన రాజకీయప్రస్థానం జిల్లా అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. అప్పటికప్పుడు ఆయన రాజకీయాల్లో పార్టీ కండువాలు మార్చుతూ కొనపాగుతున్నారు. తాజాగా రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి అధికారంలో ఉండటంతో డాక్టర్ హరిప్రసాద్‌కు తగిన ప్రాధాన్యతనిస్తూ సిఎం చంద్రబాబు,ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎట్టకేలకు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా పదవిని కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో టిడిపిలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన సీనియర్ నేతలు సూరాసుధాకర్‌రెడ్డి, వి.పుష్పావతియాదవ్, బుల్లెట్‌రమణ, బి.శ్రీధర్‌వర్మ, కంకణాల రజినీకాంత్‌నాయుడు, డాక్టర్ సప్తగిరి ప్రసాద్, డాక్టర్ ఎన్‌బి సుధాకర్‌రెడ్డి వంటి నేతలకు టిడిపిలో మొండిచేయేననేది స్పష్టమైంది. మరీ ఈ నేతలు పార్టీకోసం ప్రాణంఇస్తూ పార్టీలో ఓటుబ్యాంకు కలిగిన బలమైన నేతలుగా ఉన్నారు. వీరికి టిడిపిలో తగిన ప్రాధాన్యత లేకపోవడంతో వీళ్ళు పార్టీ మారుతారా?లేక టిడిపితోనే ఉంటారా??అనేది కాలం నిర్ణయించనుంది. ఇదిలా ఉండగా తిరుపతి జిల్లాకు చెందిన ముగ్గురు నేతలకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తూ పదవులు కట్టబెట్టడంతో టిడిపి,జనసేన పార్టీల శ్రేణులు కొంత సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పదినెలల కాలం తరువాత తిరుపతి నేతలకు నామినేటెడ్ పదవులు దక్కడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి .

వేడుకగా జరుగుతున్న తిరుపతి గంగ జాతర

మాతంగివేషంలో గంగమ్మకు మొక్కులు

తిరుపతి(రవాణ),మే 11ప్రభాతవార్త:

తిరుపతి గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మజాతర ఉత్సవాల్లో ఆదివారం ఉదయం భక్తులు మాతంగి వేషం ధరించి గంగమ్మను దర్శించుకున్నారు. చిన్నపెద్ద తేడా లేకుండా భక్తులు మాతంగి వేషంలో ఆగవేషం ధరించి అచ్చం మహిళల్లాగా మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందు ఆదివారం ఉదయం గంగమ్మకు ఉదయం అర్చకులు విశేష అభిషేకం చేసి అమ్మవారిని మాతంగివేషంలో అలంకరించారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరవధికగా ఆలయంలో భక్తులకు అమ్మవారి దర్శనం చేయించారు. తిరుపతి నగరం గంగమ్మజాతర ప్రధానవేడుక రేపు సమీపిస్తుండంతో నేటి అర్ధరాత్రి శాంతిఅభిషేకం చేయనున్నారు. భక్తులకు సౌకర్యాలు, క్యూలైన్ల నిర్వహణ, ఆలయంలో పరిశుభ్రతపై తిరుపతి కమిషనర్ మౌర్య, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, డిఎస్పీ భక్తవత్సలం, సిఐ ఈఓ జయకుమార్ ప్రశాంతంగా దర్శనంచేసుకునేలా సిబ్బందితో శ్రీనివాసులు పరిశీలించారు. ఆలయంకు విచ్చేసిన భక్తులకు ఆలయ సేవలందించారు.

తిరుపతికి కమిషనర్ అయినా గంగమ్మకు భక్తురాలినే

-అమ్మకు సారె సమర్పించిన మౌర్యదంపతులు

తిరుపతి(రవాణ),మే 11ప్రభాతవార్త:

తిరుపతితాతయ్యగుంట గంగమ్మజాతరలో ఆదివారం ఉదయం గంగమ్మకు తిరుపతి నగర కమిషనర్ మౌర్య దంపతులు పవిత్రంగా సారెను సమర్పించారు. నగరానికి కమిషనర్ అయినా గ్రామదేవత గంగమ్మకు భక్తురాలినేనంటూ స్వయంగా తలపై సారె పెట్టుకుని భక్తితో ఆలయం వద్దకు వచ్చారు. ఇక్కడ ఆలయ అర్చకులు, ఆలయ ఈఓ జయకుమార్ స్వాగతం పలికి సారెను అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.రాష్ట్రప్రజలు, తిరుపతి జిల్లా ప్రజలు సంతోషంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కమిషనర్ ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ అమ్మవారి జాతరలో పాల్గొని గంగమ్మ ఆశీస్సులందుకోవాలన్నారు.

తిరుపతి రైల్వేస్టేషన్‌లో

భద్రతా దళాల మాక్ డ్రిల్

తిరుపతి కార్పొరేషన్, మే 11, ప్రభాతవార్త

భారత్ పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తత తీవ్రస్థాయిలో చేరుకున్న నేపథ్యంలో ప్రయాణికులకు విపత్తి పరిస్థితుల్లో ఏ విధంగా నడుచుకోవాలో తెలియ పరచడానికి, రైల్వే భద్రత దళం, రైల్వే పోలీస్ వారు తిరుపతి రైల్వే స్టేషన్‌లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ మాక్‌డ్రిల్‌లో రైల్వే హెల్త్ యూనిట్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్, బాంబ్ డిటెక్షన్ డిస్పోజల్ స్క్వాడ్ టీమ్, ఫైర్ సేఫ్టీ టీమ్, డాగ్ స్క్వాడ్ టీమ్ పాల్గొన్నారు. రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఏదైనా అపాయం జరుగునని ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా సమాచారం అందిన వెంటనే బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ టీము, డాగ్ స్క్వాడ్ టీమ్ ఏ విధంగా తనిఖీలు చేస్తాయో, అలాగే ప్రమాదవశాత్తు ఎవరైనా గాయపడినా, అస్వస్థతకు గురైనా, వెంటనే స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్, ఇతర భద్రతా దళాలు ఏ విధంగా బాధితులను వైద్య శిబిరాలకు తరలిస్తారో మాక్ డ్రిల్ ద్వారా ప్రయాణికులకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరాలకు చేరుకున్న బాధితులకు రైల్వే డాక్టర్ ద్వారా వైద్య చికిత్స ఏ విధంగా అందించబడుతుందో ఈ మాక్ డ్రిల్ ద్వారా ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ప్రయాణికులు ఎటువంటి విపత్తి పరిస్థితుల్లోనూ కూడా భయాందోళనలకు గురికాకూడదని, వారికి తక్షణ భద్రత వైద్య సదుపాయాలు కల్పించబడతాయని రైల్వే పోలీస్ మరియు రైల్వే భద్రత దళం వారు తెలియజేశారు. రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ ఆశీర్వాదం మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత కొరకు రైల్వే విభాగం ఎల్లప్పుడు తగు చర్యలు తీసుకుంటుందని, రైల్వే పరిసరాల్లో ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బృందాలు అప్రమత్తంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ సందీప్, రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ ఆశీర్వాదం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎన్.వి. రమణ, ఎస్ టి ఎఫ్ ఇన్స్పెక్టర్ పోతురాజు, బి డి టీం ఎస్ ఐ సుబ్బరాజు, ఎస్సైలు ధర్మేంద్ర రాజు, రాంబాబు, కాశిం, నదియా, మల్లికా మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

అరుణాచలం ఆలయానికి వెళుతూ ప్రమాదం

ఆర్టీసీ బస్సు, కారు ఢీ
మహిళ మృతి - ముగ్గురికి గాయాలు

రొంపిచెర్ల, మే 11, ప్రభాతవార్త :

తిరుపతి -మదనపల్లి జాతీయ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మరణించగా, ముగ్గురికి గాయలయ్యాయి. బాధితుల కథనం మేరకు.. వైయస్సార్ కడప జిల్లా, యర్రమ్మక్క పల్లెకు చెందిన రమణ కుటుంబ సభ్యులు ఏడుగురు అరుణాచలం ఆలయ దర్శనం కోసం ఆదివారం బయలుదేరారు. చిత్తూరు మీదుగా వెళ్లాల్సిన వారు తిరుపతికి వెళ్లి అక్కడ దేవుని దర్శనం చేసుకుని మళ్లీ అరుణాచలం పోదామని వెళుతుండగా రొంపిచెర్ల మండలం, పెద్దగొట్టిగల్లు బస్‌షెల్టర్ వద్ద తిరుపతి నుంచి రాయచోటికి వెళ్తున్న ఆర్టీసీ డీలక్స్ బస్సు, అరుణాచలం వెళుతున్న కియా సెల్టోస్ కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న రమణ(59), భార్య రాధ(55), చైతన్య (16), రేష్మికా (4) గాయపడ్డారు. గాయపడిన వారిని 108 వాహనంలో చికిత్స కోసం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే గాయపడిన మహిళ రాధ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దైవదర్శనానికి వెళుతూ జరిగిన ప్రమాదంలో మహిళ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరున వినిపిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు, కారు రెండూ దెబ్బ తిన్నాయి. రొంపిచర్ల పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో, బైక్ ఢీ : ఒకరి దుర్మరణం

చిట్టమూరు, మే 11 ప్రభాతవార్త

మల్లాం,నాయుడుపేట రోడ్డు మార్గంలో కొత్తగుంట సబ్ స్టేషన్ సమీపంలో ఆటో బైక్ ఢీకొన్నాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కోట మండలం జరుగుమల్లి గ్రామానికి చెందిన ఉదయగిరి బాబు, మంజుల కుమారుడు సుధీర్ (23) మేనకూరు కంపెనీలో ఉద్యోగం చేసుకొని స్వగ్రామానికి బైక్‌లో ఆదివారం ఉదయం తిరుగు ప్రయాణమయ్యారు. నాయుడుపేట పుదురు గ్రామాలకు చెందిన ఉదయగిరి సుధీర్, శివ, అను ఇరువురు చిట్టమూరు నుండి కల్లు తీసుకువస్తున్న క్రమంలో ఆటో, బైక్ ను ఢీకొనడంతో బైక్‌లో ఉన్న సుధీర్ తల నుజ్జునుజ్జయి మృతి చెందగా వెనుక ఉన్న శివ గాయాలపాయాలయ్యాడు. తీవ్రంగా గాయపడి కాలు విరిగిన శివాను వాకాడు గవర్నమెంట్ హాస్పిటల్‌కి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. కేసు నమోదు చేసిన చిట్టమూరు ఎస్సై చిన్న బలరామయ్య మృతి చెందిన సుదీర్‌ను పంచనామ నిమిత్తం నాయుడుపేటకు తరలించారు.

విద్య, సంక్షేమ మౌళిక వసతుల కార్పొరేషన్ ఛైర్మన్‌గా రాజశేఖర్

కుప్పం, మే 11 ప్రభాతవార్త

రాష్ట్ర విద్య, సంక్షేమం మరియు మౌళిక వసతుల కల్పన కార్పోరేషన్ ఛైర్మన్‌గా కుప్పం మండలం కంగుందికి చెందిన ఎస్. రాజశేఖర్ నియమితులయ్యారు. ఈయన ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. మంత్రి నారా లోకేష్‌కు సన్నిహితుడైన రాజశేఖర్ గతంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర క్లస్టర్ యూనిట్ బూత్ సమన్వయకర్తగా కీలక బాధ్యతలు నిర్వహించారు. పార్టీ ఐటి విభాగంలో సైతం పనిచేశారు. ఈయన సేవలను గుర్తించిన సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లు రాజశేఖర్‌కు రాష్ట్ర స్థాయిలో కార్పోరేషన్ ఛైర్మన్ పదవి కట్టబెట్టారు.

కాణిపాకంలో కొనసాగుతున్న వేసవి రద్దీ

కాణిపాకం శ్రీవరసిది వినాయక స్వామి అల యంలో వేసవి రద్దీ కొనసాగుతోంది.శని, ఆదివారాలు ప్రభుత్వ సెలవురోజులు కావ డం, ఇంటర్, 10వ తరగతి పరీక్షలు పూర్తయి ఫలితాలు రావడంతో భక్తులు కాణిపాకానికి తరలివస్తున్న

శరవేగంగా శివం టు శివం రోడ్డు పనులు

శ్రీకాళహస్తి,మే 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టిన శివం టు శివం రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయి. జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి అయ్యాయి. ఈ పనులను దేవాదాయశాక సిఇ జివిఆర్ శేఖర్, దేవాదాయశాఖ ఇఇ గంగయ్య, స్థానిక ఇఇ మురళిధర్‌రెడ్డి వారి సిబ్బందితో కలసి పర్యవేక్షించారు.శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం,పట్టణంలో ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరణకు 2017లో తెలుగుదేశం పార్టీనియమించిన ధర్మకర్తల మండలి చైర్మెన్ పోతుగుంట గురవయ్యనాయుడు శివం టు శివం రోడ్డును ప్రతిపాదించారు.శ్రీకాళహస్తి స్వర్ణముఖి తీరాన్ని టాంక్‌బండ్ స్థాయిలో తీర్చి దిద్దుటకు అప్పటి మంత్రి,శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఆమోదించారు. అలాగే మాస్టర్‌ప్లాన్‌ను అమలుకు నిర్ణయించారు. అయితే గత ఐదేళ్ళలోవైకాపా ప్రభుత్వ హయాంలో పరిశీలనలకే పరిమితం చేసారు. అంచనాలు ఇబ్బడిముబ్బడిగా పెంచుకున్నారు.

శరవేగంగా పనులు . . .

ఉమ్మడి ప్రభుత్వం వచ్చినతరువాత శివం టు శివంరోడ్డుపనులకు సంబంధించిన కాంట్రాక్టును ఖరారు చేసారు. పనుల నిర్వహణకు సంబంధించి క్షేత్ర స్థాయిలో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అధికారులతో కలసి పరిశీలించారు. రాబోవు రోజుల్లో ఎస్ ఎస్ కెనాల్ నీటిని స్వర్ణముఖికి అనుసంధానం చేయనున్న దృష్ట్యా వంతెన అధికారులు రూపొందించిన ప్రతిపాదన కన్నా స్వర్ణముఖి వంతెన నుంచి చెంబేడు ప్రాజెక్టు వరకు రోడ్డు పక్కన 'సైట్ సీయింగ్‌కు' దిమ్మెలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాలకు ముందే అర్ధనారీశ్వరాలయం నుంచి చెంబేడు ప్రాజెక్టు వరకు రోడ్డును పూర్తి చేయటానికి కాంట్రాక్టర్ సుముఖత వ్యక్తం చేసారు. దాంతో పనుల్లో వేగం పుంజుకుంది.ఐదేళ్ళు పాటు ప్రకటనలకే పరిమితం అయిన వైకాపా పాలనకు దీటుగా గెలిచిన పదినెలల్లోనే కార్యరూపం దాల్చుటకు సుధీర్‌రెడ్డి చొరవను శ్రీకాళహస్తి ప్రజలు ప్రశంసిస్తున్నారు.దేవాదాయశాఖ సిఇ జివిఆర్ శేఖర్ తనసిబ్బందితో పనుల తీరును పరిశీలించారు.కాంట్రాక్టర్‌తో చర్చించారు. శ్రీకాళహస్తి ఇఇ మురళీధర్‌రెడ్డి శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి సూచించిన మార్పులు గురించి సిఇకి వివరించారు. ఆయన కాంట్రాక్టర్లకు ఎంఎల్ఏ సూచనల మేరకు పనులు చేయాలని సూచించారు.కాగా అర్ధనారీశ్వరాలయం ఆధునీకరణపనులు దాదాపుపూర్తి కావచ్చాయి. సుమారు పాతికేళ్ళ ముందు స్వర్ణముఖి నదిలో పట్టణంలోని మురుగునీటిని తొలగించుటకు ఏర్పాటు చేసినపైప్‌లైన్లను తొలగించారు. రామసేతు వంతెన నుంచి చెంబేడు ఆనకట్ట వరకు చదును చేసిన పనులను పరిశీలించారు.మరో ఆరునెలల్లో రోడ్డు పనులు పూర్తి చేసి శ్రీకాళహస్తికి మరో కొత్త అందాన్ని ఆపాదించనున్నారు.గతంలో దుర్గాంబ కొండ పక్కనే సాగే రోడ్డు పనులు స్వర్ణముఖి నదిలోకి విస్తరించనున్నాయి.

అటవీ ప్రాంతంలో వ్యక్తి ఆత్మహత్య

వి.కోట, మే 11 ప్రభాతవార్త

మండలంలోని కొమ్మర మడుగు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామానికి చెందిన చెంగలరాయప్ప (65) అనే వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు గీత కార్మికుడు అని తెలిపారు. కాగా అనారోగ్య సమస్యలతో చెంగలరాయప్ప ఆత్మ హత్య చేసుకున్నట్లు కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోలీసులు పంచనామాకుతరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

– కడ పి.డి. వికాస్ మర్మత్

కుప్పం, మే 11 ప్రభాతవార్త

నియోజకవర్గస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంకై కుప్పం మండల కార్యాలయంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్య క్రమంను సోమవారం రద్దు చేసినట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తెలిపారు. కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ జాతరకు సంబంధించి ఏర్పాట్ల పర్యవేక్షణ ఉండడంతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేశామన్నారు. ప్రజలు గమనించాలని కోరారు.

చిత్తూరులో మళ్లీ మళ్లీ వసుందర ఎగ్జిబిషన్

చిత్తూరురూరల్, మే 11 ప్రభాతవార్త: చిత్తూరు పట్టణం, ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ఏర్పాటుచేసిన మళ్లీ మళ్లీ వసుంధర ఎగ్జిబిషన్‌ను ఆదివారం చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, ఇతర దేశం నాయకులతో కలసి ప్రారంభించారు. ప్రస్తుతం వేసవి సెలవుల్లో విద్యార్థులకు వినోదంను కల్పించడానికి ఎటువంటి వినోదాత్మక కార్యక్రమాలు నోచుకోని చిత్తూరులో భారీ ఎత్తున ఎగ్జిబిషన్‌ను ప్రారంభించడం హర్షించదగ్గవిషయమన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, చిన్న పిల్లల కోసం ఏర్పాటుచేసిన రకరకాల చేపలతో కూడిన ఎక్వేరియం, అవతార్ ఎంతగానో ఆకట్టుకొంటాయన్నారు. అలాగే జెయింట్‌వీల్, ఇతర ఫ్యాన్సీ వస్తువులు, తినుబండారాలు వుండడంతో కుటుంబసమేతంగా పిల్లలలతో ఎగ్జిబిషన్‌ను సందర్శించడానికి అనువుగావుందన్నారు. ఈ కార్యక్రమంలో చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, ఎగ్జిబిషన్ నిర్వాహకులు మల్లికార్జున, లక్ష్మీపతి, ఇతర టిడిపి నేతలు పాల్గొన్నారు.

చిత్తూరు రూరల్‌లో రూ.7.82 కోట్లతో అభివృద్ధి పనులు

చిత్తూరురూరల్, మే 11 ప్రభాతవార్త:

చిత్తూరు రూరల్ మండలంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ రూ. 7,82కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఆదివారం అనంతాపురం కాంప్లెక్స్ వద్ద రూ.782.22 లక్షలలతో చేపట్టనున్న 92 అభివృద్ధి పనుల పైలాన్‌ను ఆవిష్కరించారు. ఇప్పటికే సిమెంట్‌రోడ్డు పూర్తిస్థాయిలో నిర్మించా మని, రోడ్లు, కొన్ని మౌలిక సదుపాయాల భవనాలు నిర్మించాల్సి వుందన్నారు. అలాగే వైవెంకటాపురం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో త్వరలోనే ఆరు కంపెనీలు ప్రారంభమవుతాయని, యువతకు ఎక్కువ ఉద్యోగాలు ఇవ్వాలని కంపెనీలకు స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, సీనియర్ నాయకులు చంద్రప్రకాష్, శశికర్‌బాబు, జయచంద్రనాయుడు, మోహన్‌రాజ్, మేషక్, శ్యామ్ , మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమీషన్ దృష్టికి ఎస్సీల సమస్యలు

శ్రీరంగరాజపురం, మే 11 ప్రభాతవార్త:

ఎస్సీల సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలులో ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాలను బిజెపి నేషనల్ కౌన్సిల్ సభ్యులు, జిడినెల్లూరు నియోజవకర్గ ఇన్‌ఛార్జీ రాజేంద్ర ఆదివారం ఎస్సీ కౌన్సిల్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్ర దృష్టికి తీసుకెళ్ళారు. గత ప్రభుత్వంలో ఎన్ఎఫ్‌డిసి నిధులు దాదాపు 200 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే రాష్ట్రంలోని అప్పటి వైకాపా ప్రభుత్వం ఆ నిధులను ఉపయోగించుకోలేదన్నారు. నిధులు ఉపయోగించుకోకపోవడంతో ఆ నిధులు వెనక్కి వెళ్ళాయన్నారు. ఆ నిధులను వెనక్కి తీసుకువచ్చి నియోజకవర్గాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. అలాగే స్టార్ట్ అప్ రుణాల మంజూరులో బ్యాంకులు ఎస్సీలను అన్యాయం చేస్తున్నారని, అర్హులైన వారికి రుణాలు ఇవ్వడం లేదని రాజేంద్ర ఫిర్యాదు చేశాడు. అలాగే ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులను పెంచాలని ఆయన కోరారు. జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్‌నాయుడు, ఎస్సీ నాయకులు రవికుమార్, బాబు, భాను, పరదేశి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిజాయితీ

చిత్తూరు టౌన్, మే 11 ప్రభాతవార్త:

చిత్తూరు నగరం హైరోడ్డులో చిన్న షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్న వినాయక నిజాయితీకి నిలుటద్దంగా నిలిచి అందరి ప్రశంసలు అందుకు న్నాడు. తన దుకాణం వద్దకు ఎదో పనిగా వచ్చి అక్కడ మరచి వెళ్ళిన 25 లక్షల రూపాయల విలువైన 240 గ్రాముల బంగారు నగలను నిజాయితీగా అప్పగించాడు. గంగాధరనెల్లూరు మండలంకు చెందిన కాంట్రాక్టర్ యోగానందం శనివారం చిత్తూరు నగరానికి వచ్చి హైరోడ్డులోని విష్ణుభవన్ ప్రక్కన వున్న జ్యోతి ట్రేడర్స్ బియ్యం దుకాణంలో రెండు బస్తాల బియ్యం కొనుగోలు చేశాడు. ఈ క్రమంలో బియ్యం బస్తాలను కారులో పెడుతున్న సమయంలో తన వద్ద వున్న ఒక బ్యాగును అక్కడే వదలి బియ్యం బస్తాలను కారులో వేసుకుని బెంగళూరుకు బయలుదేరాడు. యోగానందం మరచి వెళ్ళిన బ్యాగులో 25 లక్షల రూపాయల విలువైన 240 గ్రాముల విలువైన బంగారు నగలు వున్నాయి. ఇంటికి వెళ్ళిన యోగానందం తన వద్ద వున్న బంగారు నగల బ్యాగు లేకపోవడంతో ఆందోళన చెంది చిత్తూరు టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఫిర్యాదు స్వీకరించిన టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య, వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్, సిబ్బంది క్రైమ్ పోలీసులకు సమాచారం అందించి సంఘటనా స్థలం చేరుకుని విచారణ ప్రారంభించారు. ఈ క్రమంలో అదే ప్రాంతంలో షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్న వినాయకం తన వద్ద వున్న బ్యాగును భద్రంగా పోలీసులకు అప్పగించాడు. ఈ మేరకు పోలీసులు ఫిర్యాదుదారుడు యోగానందంను స్టేషన్‌కు పిలిపించి బ్యాగును ధృవీకరించి అందులో వున్న బంగారు నగలను అతనికి అప్పగించారు. ఎస్పీ మణికంఠ చందోలు, చిత్తూరు డిఎస్పీ సాయినాథ్‌లు వినాయకం నిజాయితీని మెచ్చుకుని అభినందించారు.

విజయపురం ఆది ఆంధ్రవాడలో తాగునీటి సమస్య

విజయపురం,మే 11 ప్రభాతవార్త:

మండలంలోని విజయపురం ఆది ఆంధ్రవాడలో తాగునీటి సమస్య చోటుచేసుకుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని మోటారు 20 రోజుల క్రితం మరమ్మతుకు గురికావడంతో మోటారు మరమ్మతు చేయడానికి బోరు నుంచి తీశారని, కానీ ఇంత వరకు మోటారు అమర్చలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం వ్యవసాయ మోటారు వద్దకు వెళ్లాల్సి వస్తున్నదని అధికారులు స్పందించి చర్యలు తీసుకుని తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వైఎస్సార్సీకి చెడ్డపేరు తెస్తే సహించేది లేదు

– జిల్లా ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

శాంతిపురం, మే 11 ప్రభాతవార్త వైఎస్సార్సీకి ఎవరైనా సరే చెడ్డపేరు తెస్తే సహించేది లేదని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, మండల కన్వీనర్ దండపాణి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం శాంతిపురంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శాంతిపురం జడ్పీటిసి శ్రీనివాసులుతో కలసి కొందరు కూతేగానిపల్లిలో సమావేశం జరిపారని, ఇందుకు పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. పార్టీ కొంతమందిని సస్పెండ్ చేసిందని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి కార్యకర్తలు, నేతలు ఎంతో కష్టపడ్డారని, కొన్ని అవమానాలు సైతం భరించారన్నారు. పార్టీ అధికారంలో లేని సమయంలో జడ్పీటిసి శ్రీనివాసులు కొంతమందిని కూడగట్టుకుని ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ భరత్‌పై విమర్శించే స్థాయికి వచ్చారన్నారు. వైఎస్ జగన్ సిఎం అయ్యాక శ్రీనివాసులు పార్టీలో వచ్చారన్నారు. ఆయన గెలుపుకు అందరూ కృషి చేశారన్నారు. ఎమ్మెల్సీ భరత్ అందుబాటులో లేరని చెప్పేవారు జడ్పీటిసి పంచాయతీలో సర్పంచ్ ఎన్నికల్లో ఎందుకు గెలిపించలేదని ప్రశ్నించారు. కేడర్‌ను అయోమయానికి గురిచేయవద్దన్నారు. త్వరలో పార్టీ అధినేత జగన్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి ఆదేశాలతో పార్టీ సమావేశం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ భరత్ కార్యకర్తలకు అందుబాటులో ఉన్నారన్నారు. సమావేశంలో నేతలు ప్రభాకర్‌రెడ్డి, మురుగేష్, శ్రీధర్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

కార్యకర్తల్ని పట్టించుకోమంటే సస్పెండ్ చేస్తారా

– జడ్పీటిసి శ్రీనివాసులు

శాంతిపురం, మే 11 ప్రభాతవార్త

వైకాపాలో కష్టపడిన కార్యకర్తలు, నేతలకు అండగా ఉంటూ పట్టించుకోవాలని అడిగితే తమను సస్పెండ్ చేయడం దారుణమని జడ్పీటిసి శ్రీని వాసులు, మాజీ సర్పంచ్ వసనాడు మురళి, నీ లమ్మ జగదీష్ పేర్కొన్నారు. ఆదివారం కూతే గానిపల్లిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీలో కష్టపడిన వారికి విలువ లేదని కొందరు కోవర్టులకే ఎమ్మెల్సీ భరత్ విలువ, పదవులు ఇస్తూ కార్యకర్తలు, నేతల్ని మరచిపోయారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో కౌంటింగ్ సందర్భంగా భరత్ టిడిపి వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చి వెళ్లిపోయారన్నారు. కార్యకర్తలకు ఆయన అందుబాటులో లేరని ఎవరైనా ఫోన్ చేస్తే బెంగళూరు లేదా హైదరాబాద్‌లో ఉన్నట్లు చెబుతారన్నారు. జడ్పీటిసి, సర్పంచ్ టికెట్లు ఇచ్చిన సమయంలో డబ్బు వసూలు చేశారని ఆరోపించారు. రామకుప్పం ఎంపిపి, కుప్పం మున్సిపాలిటీని ఎమ్మెల్సీ భరత్ చేజేతులా టిడిపికి అందించారన్నారు. ఇలాగే ఉంటే పార్టీకి కష్టపడే కార్యకర్తలు కరువవుతారన్నారు. కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకునేందుకు తాము సమావేశం ఏర్పాటుచేశామన్నారు. కార్యకర్తల సమస్యల్ని పార్టీ అధినేత వైఎస్ జగన్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డిలకు తెలియజేస్తామన్నారు. అంతకుముందు వారు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఇంతలోనే పోలీసులు అక్కడకు చేరుకుని సమావేశాన్ని నిలుపుదల చేయించారు.

వీర జవాన్ మురళీనాయక్‌కు ఘన నివాళులు

రామకుప్పం, మే11 ప్రభాతవార్త

ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పాకిస్తాన్ దాడిలో మృతి చెందిన వీర జవాన్ మురళీనాయక్‌కు స్థానిక టిడిపి కార్యాలయంలో నేతలు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు. మురళి నాయక్ చిత్రపటానికి పూజలు చేసి జై భారత్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు మునస్వామి, పట్ర నారాయణ, ఆనందరెడ్డి, నరసింహులు, ఆంజనేయరెడ్డి, రామూర్తి, కృష్ణనాయక్, వెంకటరామేగౌడు, కామరాజు నాయక్, రఫీ, వెంకటరమణ, అనసూయ, విశ్వనాథ్, వెంకటాచలం, బాలరాజు, సుబ్రి, అవినాష్, ఆదిల్, మంజునాథ్, సురేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు?

– బట్టందొడ్డి సచివాలయంలో భూ ఆక్రమణ.

పెద్దపంజాణి, మే 11 ప్రభాతవార్త:

మండలంలోని బట్టందొడ్డి గ్రామంలో కొంతమంది ప్రభు త్వ స్థలంలో అక్రమ కట్టడాలు చేస్తున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. గ్రామంలోని సచివాలయ ఆవరణంలో ప్రభుత్వ భూమి సుమారు మూడు సెంట్లకుపైగా ఖాళీగా ఉందని ఈ ఖాళీభూమి అలాగేఉంటే భవిష్యత్తులో ప్రభుత్వ కార్యలయాలు నిర్మాణంకు ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. అయితే గ్రామానికి చెందిన కొందరు ఆక్రమణ దారులు ఈ ఖాళీ భూమిపై కన్నేసి అక్రమంగా ప్రవేశించి అక్రమ కట్టడాలు కడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్థులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోలేదని తెలిపారు. అక్రమార్కులు మాత్రం దర్జాగా నిర్మాణం చేపడున్నా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. ఇలాగే ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని ఇళ్ళ నిర్మాణాలను చేపడితే భవిష్యత్తులో ప్రభుత్వ కార్యలయాలకు భూమి దొరకని పరిస్థితి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలను నిలిపేసి ప్రభుత్వ భూమి కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

యదేచ్ఛగా వెదురు అక్రమ రవాణా

ధ్వంసమవుతున్న రిజర్వ్ ఫారెస్ట్

సోమల, మే 11 (ప్రభాతవార్త)

సోమల మండలం 81 చిన్న ఉప్పరపల్లి సమీపంలోని రిజర్వు ఫారెస్టు అడవి దొంగలు పడి యదేచ్ఛగా వెదురు కొల్ల కొడుతున్నారు. కొంతకాలంగా అడవిని దొంగలు దోచుకుంటున్న అధికారులు మాత్రం మీనమేషాలు లెక్కిస్తూ ఉండేవారు. డీఎఫ్ఓగా భరణి బాధ్యతలు స్వీకరించడంతో అడవి దొంగల గుండెల్లో గుబులు రేగింది. కింద స్థాయి అధికారులకు ఆమె స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో చాలావరకు కట్టడి చేయగలరు. తిరిగి గత పది రోజులుగా రెండు వర్గాలు పోటీపడి వెదురు నరికి అమ్ముకుంటున్నారు. అధికారులు స్పందించి స్మగ్లర్ల భరతం పట్టి అడవి రక్షించాల్సి ఉంది

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

కుప్పం, మే 11 ప్రభాతవార్త

కాకినాడ రైలు ఎక్కబోతూ ఓ గుర్తు తెలియని వ్యక్తి ప్రమాదవశాత్తు రైలు కిందపడి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మృతుడిని ఎవరైనా గుర్తు పడితే కుప్పం రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

గంగమ్మకు విరాళాల వెల్లువ

బోయకొండ(చౌడేపల్లి), మే 11 ప్రభాతవార్త

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు పలు వురు భక్తులు విరాళాలందించారు. అమ్మవారి ఆలయంలో జరుగుతున్న పలు కార్యక్రమాలకు బెంగళూరు బివి చంద్రప్ప రూ. 50వేలు, అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం కండివాండ్లపల్లి నారాయణరెడ్డి ఆయన కుటుంబ సభ్యులు గోశాలకు రూ. 50,116లు అదే విధంగా రూ. 50వేలు విలువ చేయు వెండి వడ్డాణము, బెంగళూరు వెంకటేష్‌రెడ్డి రూ. 10వేలను విరాళాల రూపంలో ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరంకు అందించారు. దాతలకు గంగమ్మ దర్శనభాగ్యం కల్పించి పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. ప్రధానార్చకుడు గంగిరెడ్డి, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులచే వాహనాల తనిఖీలు

చౌడేపల్లి, మే 11 ప్రభాతవార్త

స్థానిక బస్టాండు నందు మూడు రోడ్ల కూడళ్ళలో పోలీసులు వాహనాలను తనిఖీ చేసారు. ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. వాహ నాల్లో వస్తువులను పరిశీలించారు. వాహన దారులు రోడ్డుభద్రతానియమాలుపాటించాలనివారికి తెలియ జేసారు. ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

లోక సుభిక్షం కోసం సహస్రనామ పారాయణం

చౌడేపల్లి, మే 11 ప్రభాతవార్త

లోకం సుభిక్షం, దేశ రక్షణ కోసం ఆర్యవైశ్య లలితా మహిళా మండలి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి. స్థానిక హరి మందిరం నందు శ్రీ లక్ష్మీనృసింహ కరావలంభ స్తోత్రం, విష్ణుసహస్ర నామం పారాయణం చేసారు. ఇండియా-పాక్‌ల మధ్య ఇటీవల జరిగిన యుద్ధానంతరం సైనికులు త్వరగా కోలుకోవాలని విశేష పూజలు నిర్వహించారు. మహిళా మండలి అధ్యక్షురాలు ఇస్సా నాగలక్ష్మి, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

27న దేశంలోకి నైరుతి రుతుపవనాలు

పూతలపట్టు, మే 11, ప్రభాతవార్త

ఈ నెల 27న దేశంలోకి నైరుతి రుతుపవనాలు రైతులకు ఈ ఏడాది చల్లని కబురు ముందుగానే అందింది. దేశంలోకి నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే ప్రవేశించనున్నట్లు భారత వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 27 నాటికి రుతుపవనాలు కేరళను తాకుతాయని పేర్కొంది. సాధారణంగా ఏటా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తుంటాయి. ఆ తర్వాత అవి విస్తరించడంతో దేశమంతటా విస్తారంగా వర్షాలు కురవడం ప్రారంభమవుతాయి. ఈ ఏడాది సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి తెలిపింది.

వైభవంగా లక్ష్మినరసింహ స్వామి జయంతి

కల్లూరు, మే 11, ప్రభాతవార్త

పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మి నర సింహ స్వామి ఆలయంలో ఆదివారం స్వామి వారి జయం తిని వైభవంగా జరుపుకున్నారు. ఆలయంలో ఉద యం హోమాలు జరిపారు. అనంతరం స్వామి వారికి అర్చనలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పూజ లు చేశారు. స్వామివారికి వేదమంత్రాలతో ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు కళ్యాణోత్సవాన్ని జరిపించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిపారు. ఉభయదారులు కొంగర వారి పల్లెకు చెందిన సూర్యనారాయణ పిల్లై, కుటుంబ సభ్యులు ఆనంద, కుటుంబ సభ్యులు భాను ప్రకాష్ కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మురళి నాయక్‌కు ఘన నివాళి

సదుం, మే 11, ప్రభాతవార్త

భారత్ పాక్ సరిహద్దుల్లో వీరమరణం పొందిన మురళి నాయక్‌కు ఆదివారం రాష్ట్ర గిరిజన సంక్షేమ సేవా సంఘం సదుంలో ఘనంగా నివాళులర్పించారు. భారతసైన్యంలో అగ్నివీరుగా చేరి విధులు చేస్తూ సరిహద్దులో మరణించినందుకు ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతకు ముందు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. పాలాభిషేకం చేశారు. జోహార్ మురళీ నాయక్ అంటూ నినాదాలు ఇచ్చారు. భారత్ మాతాకీ జై, జై భీమ్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు హరి శివప్ప, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, కోశాధికారి హరి, భాను ప్రకాష్, శంకర ,ప్రసాదరావు, వెంకట్రావు, మేఘన తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా కావమ్మ, మారయ్యల కళ్యాణోత్సవం

సదుం, మే 11, ప్రభాతవార్త

మండలంలోని సదుం పంచాయతీ భట్టువారిపల్లె వద్ద జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి కావమ్మ మారయ్యల కళ్యాణోత్సవం కన్నుల పండువగ సాగింది. ఆలయంలో మూడు రోజుల పాటు తిరునాళ ఘనంగా నిర్వహించారు. చివరి రోజు ఆదివారం సదుం నుంచి మహిళలు మేళ తాళాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించారు. జంగాలకథను బుర్రకథ రూపంలో వివరించారు. ఆఖరుగా అర్ధరాత్రి దాటిన తరువాత కంకణధారులు అగ్నిగుండ ప్రవేశం చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బెస్త సంఘం నాయకులు రత్న, నాగభూషణం, దేవేంద్ర, కరెంటు బాబు, భాస్కర్, కుమార, శ్రీన, దేవ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బూరగమందలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం సోమవారం సాయంత్రం మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబీకులచే నిర్వహించనున్నారు.

జేవీవో సంఘం అధ్యక్షుడిగా లోకనాథం

వడమాలపేట, మే 11 ప్రభాతవార్త:

పశు సంవర్ధకశాఖలో జేవీవో, వీఎల్‌వో సంఘంకు జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా లోకనాథం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం అమరావతిలో సంఘం ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా లోకనాథంను అధ్యక్షుడిగా, కార్యదర్శిగా చిట్టిబాబు, కోశాధికారిగా వసంతకుమార్‌లను ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, నరసింహులు, శివకుమార్, అనిల్ కుమార్, జాయింట్ సెక్రటరీలుగా ప్రతాప్‌కుమార్, శ్రీనివాసులు ఎన్నుకున్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

– కమిషనర్ ఎన్. మౌర్య

తిరుపతి కార్పొరేషన్, మే 11, ప్రభాతవార్త

వేసవికాలం ఎండల దృష్ట్యా ఈ మే 12వ తేదీ సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక, 9.30 నుండి 10.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మే 12వ తేది సోమవారం ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కార్యక్రమం, 9.30 నుండి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877 2227208కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు.

ముగిసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి మండల పూజలు

పుత్తూరు రూరల్, మే 11 ప్రభాతవార్త:

పుత్తూరు మున్సిపల్ పరిధిలోని మరాఠిగేటులో నూతనంగా నిర్మించిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో మండల పూజలు ఆదివారంతో ముగిసింది. 40 రోజులు పాటు స్వామివారికి అభిషేకాలు, అలంకరణలు చేశారు. ఉదయం ఆలయ ఆవరణలో గణపతి పూజ కలశస్థాపన కలశ పూజ గణపతి హోమం, నవగ్రహ హోమం, లక్ష్మీహోమం ప్రత్యేక హోమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి కర్పూర హారతులు ఇచ్చి పూజలు చేశారు. కార్యక్రమంలో హరి, మాజీ కౌన్సిలర్ పార్వతమ్మ, మునిరాజ, దాక్షాయణి, శ్రీనివాసులు, వెంకటేశులు, మునిరాజ, బాబురావు గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాతమ్మ కుంభాభిషేకంలో రోజా

పుత్తూరు రూరల్, మే 11 ప్రభాతవార్త:

మండలంలోని తిరుమలకుప్పం పంచాయతీకి చెందిన ఏఏడబ్ల్యు కాలనీలో మాతమ్మ గుడి కుంభాభిషేకానికి మాజీ మంత్రి రోజాను ఆహ్వాన పత్రిక ఇచ్చి మర్యాదపూర్వకంగా గ్రామస్తులు ఆహ్వానం పలికారు. పెద్దలు చెంగన్న, రామూర్తి, సర్పంచ్ సరసు, వెంకటేశులు, ఏసు, గుడి కుంభాభిషేకానికి ఆహ్వానించారు.

వైభవంగా మాతమ్మ తిరుణాళ్ళ

విజయపురం, మే 11 ప్రభాతవార్త: మండలంలోని క్షూరికాపురం, నారపరాజు కండ్రిగ ఆది ఆంధ్రవాడ ఆదివారం మాతమ్మ తిరుణాళ్ళ వైభవంగా జరిగింది. ఉదయం గెరిగెను ఊరేగించి పూజలు నిర్వహించారు. వీధుల్లో వేప తోరణాలు కట్టి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. కాపు కట్టుకుని వందాల మంది భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు. మాతమ్మను ప్రత్యేకంగా అలంకరణ చేసి పురవీధుల్లో ఊరేగించారు.

అలరించిన నృత్య ప్రదర్శనలు

తిరుచానూరు, మే 12, ప్రభాతవార్త

తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో సాంస్కృతి నృత్య ప్రదర్శన వీక్షకులను అలరించింది. శిల్పారామం ఏవో సమాచారం మేరకు నాట్యాచార్యులు శర్మిత ఆరుద

తిరుపతి డివిజన్

హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయండి..!

రామచంద్రాపురం, మే 11 ప్రభాతవార్త: ఈ నెల 22న నిర్వహించతలపెట్టిన హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయాలని ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ అన్నారు. ఆదివారం రాయలచెరువు కట్ట సమీపంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 22న హనుమాన్ జయంతి వేడుకలను మండలంలో వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. హనుమాన్ శోభాయాత్రలో సుమారు వందకు పైగా ద్విచక్ర వాహనాలతో పివి పురం, రామచంద్రాపురం, కొత్త నెన్నూరు, గుండోడు కనుమ, కుప్పం బాదూరు మీదుగా ఆంజనేయ స్వామి వారి ఆలయం వరకు సాగుతుందన్నారు. ఈ శోభాయాత్రలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని హనుమంతుడి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏకవీర సేవ ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్, హరినాథ్ రెడ్డి, కృష్ణదాస్, తదితరులు పాల్గొన్నారు.

సొరకాయల పాళ్యం పాఠశాలకు పూర్వవైభవం

పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు చినబాబు

రామచంద్రాపురం, మే 11 ప్రభాతవార్త: సొరకాయల పాళ్యం ఉన్నత పాఠశాలకు పూర్వ వైభవం తీసుకువస్తామని పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు చినబాబు అన్నారు. ఆదివారం సొరకాయల పాళ్యం హై స్కూల్ ఆవరణలో 1999-2000 విద్యా సంవత్సరం పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని నాటి స్మృతులను గుర్తుకు తెచ్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు పాఠశాలకు చేరుకోవడానికి పూర్వ విద్యార్థుల సహకారంతో ఉచిత ఆటోలు నడపడానికి కృషి చేస్తామన్నారు. పాఠశాల గదులకు మరమత్తులు, రంగులు వేయడానికి పూర్వ విద్యార్థులు రూ.2.40 లక్షలు వ్యయం చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే గురువులను సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గురువులు రాధాకృష్ణ, నారాయణ ఆచారి, మార్కొండయ్య నాయుడు, షణ్ముగం, వీరరాఘవులు నాయుడు, గంగిరెడ్డి, గోపాల్, పూర్వ విద్యార్థుల సంఘం ఉపాధ్యక్షురాలు మీరారాణి, కార్యదర్శి మధుసూదన్, కోశాధికారి మునిచంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో అక్రమణలకు కార్యదర్శులదే బాధ్యత

తొట్టంబేడు, మే 11 ప్రభాతవార్త పంచాయతీలో ఆక్రమణలకు కార్యదర్శులదే బాధ్యత అని తహశీల్దార్ మధుసూధనరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశానం, కాలువ పోరంబోకు, చెరువు భూములు ఇతర రకాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతే జివో.ఎంఎస్.నెం.188 ప్రకారం గ్రామ పంచాయతీనే చర్యలు తీసుకోవాలని డబ్ల్యుపి.నం.18000/2021 గల కేసులో రాష్ట్ర హైకోర్టు స్పష్టంగా పేర్కొని తీర్పునిచ్చిందని ఈతీర్పుతో ఇంతకాలం గ్రామ పంచాయతీల పరిధిలో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైతే ఆక్రమణలకు గురైన భూములు గ్రామ పంచాయతీ వారిదేనని రెవెన్యూకు సంబంధం లేదని చర్యలు తీసుకునే అధికారం రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు మాత్రమే చర్యలు తీసుకఉంటారని పిర్యాదు దారుల్ని తప్పుదో పట్టించేవారని ప్రస్తుతం హైకోర్టు ఇచ్చిన తీర్పు నెం.18000/2021 ద్వారా గ్రామ పంచాయతీ కార్యదర్శుల చర్యలు తీసుకోవలందే తప్ప తప్పించుకునే అవకాశం లేదన్నారు.

అక్రమరేషన్ బియ్యం స్వాధీనం

శ్రీకాళహస్తి, మే 11 ప్రభాతవార్త

నిరుపేదలకు అందాల్సిన రేషన్‌బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామని టౌన్ సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. తెట్టు వద్ద ఆటోలో రేషన్‌బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం అందుకున్న సిఐ, సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని ఆటోను అడ్డుకుని ఆటోల ఉన్న 20బస్తాలైన 1080 కేజీల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారులకు తెలియజేసినట్లు వివరించారు. కేసు నమోదు చేసి ఆటోను సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు.

చంద్రప్పను కలసిన ఏపి మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్

శ్రీకాళహస్తి, మే 11 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్‌గా ఇటీవల నియమితులైన డాక్టర్ శ్రీహరిరావు ఆదివారం బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రప్పను మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని చంద్రప్ప నివాసానికి వెళ్ళి ఆయన్ను మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువతో సత్కరించారు. డాక్టర్ శ్రీహరిరావు తన పదవికి సంబందించిన విషయాలపై చంద్రప్పతో చర్చించారు. రాష్ట్రంలో ఆరోగ్యరంగంలో తీసుకోవాల్సిన చర్యలు, మెడికల్ విద్యలో నాణ్యత ప్రమాణాల అంశాలపై ఇద్దరూ రంగంలో తీసుకోవాల్సిన చర్యలు మెడికల్ విద్యలో నాణ్యత ప్రమాణాల అంశాలపై ఇద్దరూ అభిప్రాయాలు పంచుకున్నారు. ఈసందర్భంగా చంద్రప్ప డాక్టర్ శ్రీహరిరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

మహాబలిపురంలో వన్నియార్ ఆత్మీయ సమావేశం

-హాజరైన శ్రీకాళహస్తి వన్నెకుల క్షత్రియ నాయకులు

.శ్రీకాళహస్తి, మే 11 ప్రభాతవార్త

దక్షిణభారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లో విశేషంగా ఉన్న వన్నెకుల క్షత్రియ మరియు వన్నియార్లను సంఘటిత పరచి, వారి సమస్యలపై చర్చించడానికి తామంతా తమిళనాడు రాష్ట్రంలోని మహాబలిపురం వద్ద జరుగుతున్న వన్నియార్ సంఘం మహానాడు ఆత్మీయ సమావేశానికి రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్నియార్ కుటుంబ సభ్యులను ఒకతాటిపై తీసుకొచ్చి వారిని ప్రబల రాజకీయశక్తిగా తీర్చిదిద్దడానికి మరియు వారి సంక్షేమానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి, అలాగే వన్నియార్ కులాల రిజర్వేషన్లు దుర్వినియోగం కాకుండా చూడడానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా దృష్టి పెట్టాలని చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి కొల్లురవీంద్రతోపాటు, రాష్ట్ర వన్నెకుల క్షత్రియ ఛైర్మన్ సిఆర్.రాజన్, డైరెక్టర్‌లు మిన్నల్‌రవి, చిన్నారెడ్డి, మునిరత్నంరెడ్డి, బాలుసుబ్రమణ్యంరెడ్డి, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు వన్నెకుల క్షత్రియ కుటుంబ సభ్యులు పేటబాలాజీరెడ్డి, యంయస్‌రెడ్డి, మునిశంకర్‌రెడ్డి, చెంగారెడ్డి, దశరథ్, శ్రీనివాసులురెడ్డి, శివారెడ్డి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

తొట్టంబేడు, మే 11 ప్రభాతవార్త

పుణ్యక్షేత్రంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని డిఎస్పీ నరసింహమూర్తి, రెండవ పట్టణ సిఐ నాగార్జున్‌రెడ్డి అన్నారు. తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ఆదివారం రాజీవ్ నగర్‌లో డ్రోన్ల ద్వారా నిఘా ఉంచి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా 4 ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. ఈసందర్భంగా డిఎస్పీ, సిఐలు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించినట్లు తెలిపారు. ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీహరికృష్ణకు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పరామర్శ

రామచంద్రాపురం, మే 11 ప్రభాతవార్త ః

రామచంద్రాపురం మండలం రామాపురంకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సర్పంచ్ పవన్‌కుమార్‌రెడ్డి బావ శ్రీ హరికృష్ణను తుడా మాజీ ఛైర్మన్, చంద్రగిరి నియోజక వర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. గత కొన్ని రోజులుగా శ్రీహరికృష్ణ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇంటి వద్దకు రావడంతో అతని ఇంటికి వెళ్ళి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ముఖ్యమంత్రి ఆశీస్సులతో మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు

కేవీబీ పురం, మే 11 ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశీస్సులతో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. కేవీబీ పురం మండలం ఆరె, మిద్దికండ్రిగ కల్యాణ మండపంలో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమాల్లో ఆయన హాజరయ్యారు. తలనీలాలు సమర్పించిన ఆ కుటుంబ సభ్యులను కలసి వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆశీస్సులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఎమ్మెల్యేతో పాటు టీఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు తెరణి గోపి, మాజీ మార్కెటింగ్ ఛైర్మన్ విజయకుమార్‌నాయుడు, సర్పంచ్ బాలాజీ, పి.రమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పన్నూరులో టీడీపీ గ్రామ కమిటీ ఎన్నికలు

విజయపురం, మే 11 ప్రభాతవార్త:

మండలంలోని పన్నూరు హరిజనవాడ, ఆది ఆంధ్రవాడలో ఆదివారం విజయపురం మండలం ఎన్నికల పరిశీలకులు మీరా ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు టీడీపీ గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించి కమిటీ సభ్యులను ఎంపిక చేశారు. గ్రామంలో కార్యకర్తలందరూ సమిష్టిగా ఉండాలనిసూచించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, తెలుగు మహిళా అధ్యక్షురాలు గుణభూషణమ్మ, నాయకులు గోవిందయ్య, శివలింగం, గాలి మురళి, బెంజిమన్, పెరుమాళ్, లక్ష్మయ్య, బాబు, దొరైరాజు తదితరులు పాల్గొన్నారు.

పుట్ బాల్ ప్లేయర్ ఉదయ్ కిరణ్‌రెడ్డికి మోహిత్‌రెడ్డి పరామర్శ

రామచంద్రాపురం, మే 11 ప్రభాతవార్త ః రామచంద్రాపురం మండలం రామాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురుమూర్తిరెడ్డి కుమారుడు ఉదయ్‌కిరణ్‌రెడ్డిని తుడా మాజీ ఛైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. పుట్‌బాల్ ప్లేయర్ ఉదయ్‌కిరణ్‌రెడ్డి అనంతపురం గ్రౌండ్‌లో పుట్‌బాల్ ఆడుతుండా ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఉదయ్‌కిరణ్‌రెడ్డిని పరామర్శించారు. ఉదయ్ కిరణ్‌రెడ్డి పుట్‌బాల్ క్రీడల్లో ఉత్తమంగా రాణించాలని ఆయన కోరారు. తిరిగి మరల జట్టులో చేరి పుట్‌బాల్ ప్లేయర్‌గా కీర్తిప్రతిష్టలు పెంచాలని ఆయన ఉదయ్‌కిరణ్‌రెడ్డిని కోరారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో లక్ష్మీనరసింహాస్వామి జయంతి వేడుకలు

పూజల్లో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి, మే 11 ప్రభాతవార్త దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో రోజూ ధార్మిక కార్యక్రమాలే. ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయానికి సమీపంలోని భక్తకన్నప్ప కొండపై వెలసిన లక్ష్మీనరసింహాస్వామి జయంతి వేడుకలను శ్రీకాళహస్తీశ్వరాలయం ఘనంగా నిర్వహించారు. గతంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉన్నపుడు ఈ ఆలయానికి మహర్దశ కల్పించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి పరిసర ఆలయాల్లో కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. వివిధ రకాల సేవలకు ప్రాధాన్యత ఇస్తూ భక్తుల్లో ఆలయానికి సంబంధించిన భక్తి భావాన్ని పెంపొందింపజేస్తున్నారు. మూడేళ్ళుగా శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో లక్ష్మీనరసిం హాస్వామి జయంతి వేడుకలను నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు కూడా ఇందులో భాగస్వాములు అవుతున్నారు. కొండపై వెలసిన లక్ష్మీనరసింహాస్వామి ఆలయం లో ఆలయ పౌరోహితులు అర్థగిరి స్వామి సారధ్యంలో కలశ స్థాపన ఏర్పాటు చేసారు. వేదమంత్రా లను పఠిస్తూ నరసింహాస్వామికి పాలు, పెరుగు, చందనం, నారికేళ్ళ జలాలతో ప్రత్యేకాభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఏర్పాట్లను సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియా దవ్, దేవస్థానం ఉప ప్రధానార్చకులు దక్షిణామూర్తి, వేదపండితులు అర్థగిరి, పరిచారకులు దర్బాతులసి, రాకేష్‌శర్మ లు పూజలు నిర్వహించారు.

మాజీ శాసనసభ్యుడు హాజరు:

శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో లక్ష్మీనరసింహాస్వామి జయంతి వేడుకలకు ఆదివారం మాజీ శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనంరెడ్డి హాజరయ్యారు. ఆయనతోపాటు ఉన్నం వాసుదేవనాయుడు, సంధ్యారాణి, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, శ్రీవారిసురేష్, పఠాన్ ఫరీద్‌ఖాన్, మున్నారాయల్, కంఠా ఉదయ్‌కుమార్, పులిరామచంద్ర, సుధాకర్, మోగరాల గణేష్, జనార్ధన్, జివికే రెడ్డి, విజయ, భారతమ్మ, చెంచయ్యనాయుడు, నారాయణ, నరేంద్ర, రాజేంద్ర, రవి, సాయి, సుధీర్, ప్రసాద్, సూర్య, యాకూబ్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్ఏకు సన్మానం

శ్రీకాళహస్తి, మే 11 ప్రభాతవార్త ఇటీవల వైయస్ఆర్ రాష్ట్ర ప్రచారవర్గింగ్ అధ్యక్షులుగా నియమితులైన శ్రీకాళహస్తికి చెందిన వి.హరిప్రసాద్‌రెడ్డి ఆదివారం మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డిని కలసి దుశ్శాలువతో సత్కరించారు. తన నియామకానికి బియ్యపు మధుసూధనరెడ్డి ఎంతో సహకరించారని ధన్యవాదాలు తెలిపారు. హరి ప్రసాద్‌రెడ్డి గతంలో విద్యార్థి విభాగం లో పనిచేసారు. ఆయన సేవల్ని గుర్తించిన పార్టీ నాయకుడు రాష్ట్ర ప్రచార విభాగం బాధ్యతల్ని అప్పగించారని వివరించారు. ఈ సందర్భంగా మధుసూధనరెడ్డి సూచిస్తూ ప్రజల్లో మనకు ఆదరణ తగ్గలేదని నేడు కూటమి ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలపై ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. ఈ కార్యక్రమాల్లో తిరుపతి జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మెన్ సిరాజ్‌బాషా, కామి వెంకటేశ్వర్లు, డిజె సుధీర్ కుమార్, సదాశివ, పోతు మురళీధర్, కిషోర్, హేమంత్‌కుమార్‌రెడ్డి, నరేష్, జ్ఞానేందర్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

శివయ్య సేవలో హైకోర్టు జడ్జి

శ్రీకాళహస్తి, మే 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిట కిట లాడింది. అయితే గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది భక్తుల తాకిడి తగ్గింది. ఆదివారం రాష్ట్ర హైకోర్టు జడ్జి వి.గోపాలకృష్ణారావు కుటుంబసభ్యులతో శివయ్యదర్శనానికి వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఎఇఓ విద్యాసాగర్‌రావు, సతీష్‌మాలిక్ వేదపండితులతో స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించి ఎఇఓ సతీష్‌మాలిక్ స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

పార్టీలో స్థానం: మాజీకి ధన్యవాదాలు

శ్రీకాళహస్తిరూరల్, మే 11 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం కాపుగున్నేరికి చెందిన బాపులూరు అంకయ్యను రాష్ట్ర వైకాపా గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర సహాయకార్యదర్శిగా నియమించారు. ఈ నియామకానికి స్థానిక నాయకుడు, మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సహకారం మరువలేనిదన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినసమావేశంలో మాజీ ఎంఎల్ఏ మధుసూధనంరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ బలంగా ఉందన్నారు. ప్రజల సమ్యలపై ప్రజల తరపున పోరాటాలుసాగించాలని వివరించారు. కూటమి ప్రభుత్వం ఆచరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై స్పందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి మాజీ అధ్యక్షులు వయ్యాల కృష్ణారెడ్డి, వెంకటేష్‌నాయుడు, నాగరాజారెడ్డి, పులి రామచంద్రయ్య, నారాయణ, మునిరాజా, రవి, దిలీప్, యాకూబ్, చందు, గురుప్రసాద్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

శివయ్యసేవలో మాజీ స్పీకర్

శ్రీకాళహస్తి, మే 11 ప్రభాతవార్త దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో స్పీకర్‌గా సమర్థవంతంగా పనిచేసిన ప్రతిభా భారతి కుటుంబసభ్యులతో వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. ఆమెకు ప్రోటోకాల్ మేరకు దక్షిణ గోపురం వద్ద ఎఇఓ సతీష్‌మాలిక్ పిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు. ఆమెతో పాటు కుటుంబసభ్యులు ఎంఎల్సి కావలి గ్రీష్మ హాజరయ్యారు. స్వామి అమ్మవార్ల అంతరాలయదర్శనం తరువాత మృత్యుంజయ ఆలయంవద్ద వేదపండితులతో ఆశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చంద్రగిరి, మే 11 ప్రభాతవార్త:

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పనపాకం జడ్పీ హైస్కూల్లో జరిగింది. 1999- 2000 విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు పాఠశాలకు చేరుకుని ఆత్మీయ పలకరింపులతో ఆనందించారు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకుని ఎవరెవరు ఏం చేస్తున్నారో, ఎక్కడ స్థిరపడ్డారో స్థితిగతులను పంచుకున్నారు. ఈ క్రమంలోనే పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా రూ.25 వేలు విలువగల బీరువా, 12 కుర్చీలు వితరణ చేశారు. అనంతరం నాటి గురువులు రామచంద్రయాదవ్, సుదర్శన్ నాయుడు, చంద్రమౌళి గుప్తా, చక్రదర్, పట్టాభి, ఈశ్వర్ నాయుడు, హరి నాయుడు, ప్రసాద్, దామోదర్‌లను ఘనంగా న్మానించి, పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జగదీష్, చంద్రబాబు, వెంకటేష్, రెడ్డెమ్మ, వెంకటాద్రి, మునికృష్ణ, ఎం.జగదీష్, చంద్రశేఖర్, జ్యోతీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

రాజులగారి యర్రమరెడ్డికి కన్నీటి వీడ్కోలు

చంద్రగిరి, మే 11 ప్రభాతవార్త: చంద్రగిరి పాతపేటకు చెందిన రైతు, కాంట్రాక్టర్ రాజులగారి యర్రమ రెడ్డి (86)కి ఆదివారం కన్నీటితో అంతిమ వీడ్కోలు పలికారు. పుల్లారెడ్డి వరదమ్మల రెండవ సంతానంగా జన్మించిన యర్రమ రెడ్డి ఎస్ఎస్ఎల్సి వరకు చదివిన ఆయన బెంగుళూరులో రీబోర్ మెకానికల్‌గా పనిచేస్తూ 1963 తిరిగి సొంతూరు చంద్రగిరి చేరుకున్నారు. మొదట కాంట్రాక్టర్‌గా నాటి సిసి రోడ్లు, కాలువలు నిర్మిస్తూ వచ్చిన ఆయన ఎన్టీఆర్ పాలనలో గృహ నిర్మాణ సంస్థ మంజూరు చేసిన 100 ఎన్టీఆర్ ఇళ్ళను వికలాంగుల కాలనీలో, బీడి కాలనీలో కాంట్రాక్టు తీసుకుని పేదలకు నిర్మించి ఇచ్చారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ సమయంలో మఠం పల్లి వద్ద పేదలకు అప్పట్లో లక్ష రూపాయలు విలువైన ఇటుకలను సాయంగా అందించారు. ఆయనకు నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతికి ఎంఎల్ఏ పులివర్తి నానితో పాటు పలువురు ప్రముఖులు, స్థానికులు నివాళులర్పించారు. ఆయన సేవలు చిరస్మరనీయమయ్యాయి.

పద్మావతీదేవి సమేత కల్యాణవేంకటేశ్వరునికి పట్టుచీర వితరణ

నారాయణవనం, మే 11 ప్రభాతవార్త :

నారాయణవనంలో వెలసిన టిటిడి ఆలయం పద్మావతీదేవి సమేత కల్యాణవేంకటేశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబందించి ఆదివారం ఉదయం ధ్వజారోహణం కార్యక్రమం జరిగింది. నారాయణవనం పట్టుశాలీ వంశస్తులు ప్రతి ఏడాది పట్టు వస్త్రాలను అమ్మవారికి, శ్రీవారికి సమర్పించడం ఆనవాయితీగా వస్తున్నది. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 9గంటలకు పట్టుశాలీ వంశస్తులు పట్టువస్త్రాలను పట్టుశాలీవీధిలో వెలసిన కనకవల్లీ వేదవల్లీ సమేత వీరరాఘవులస్వామి వారి ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చి టిటిడి అధికారులకు అందించారు. కార్యక్రమంలో పట్టుశాలీ వంశం సభ్యులు గుడ్డల.వీరాస్వామి, యార్ల.జయరామయ్య, యార్ల.తులసీముని, యార్ల.పురుషోత్తం, గుడ్డల.గురుస్వామి, సుబ్రమణ్యం, మునికుమార్, గంగాధరం, మునెయ్య, పట్టుశాలీ వంశస్తులు పాల్గొన్నారు.

శింగరికోన లక్ష్మీనరసింహుని సన్నిధిలో స్వాతి నక్షత్ర పూజలు

నారాయణవనం, మే 11 ప్రభాతవార్త :

మండలంలోని వెంకటకృష్ణాపాలెం పంచాయతీ నాగిలేరు గ్రామపరిధిలోని శింగిరికోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి ఆలయ ంలో ఆదివారం సా ్వతి నక్షత్ర పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని శుద్ధి, నిత్యకైంకర్య పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లను సుగంధద్రవ్యాలతో అభిషేకం చేశారు. స్వామివారి జన్మ నక్షత్రం కావడంతో జిల్లా నలుమూలల నుంచే కాకుండా తమిళనాడు నుంచి భక్తులు తరలి వచ్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. అలాగే ఆలయంలో సుదర్శన్ హోమంను తిరుపతి నుంచి వచ్చిన అర్చకులు ఘనంగా నిర్వహించారు.

లూపస్ వ్యాధిపై అప్రమత్తం అవసరం

- మెడికల్ క్యాంపు విజయవంతం

తిరుపతి హెల్త్, మే 11 ప్రభాతవార్త ః స్థానిక కరకంబాడి రోడ్డు వినాయక సాగర్‌లో వినాయక సాగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో, శుభోదయం ఆస్పత్రి అధినేత డాక్టర్ దామోదరం నేతృత్వంలో ప్రపంచ లోపస్ దినోత్సవం సందర్భంగా వాకర్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ దామోదరం, డాక్టర్ రెడ్డెప్ప, వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ దామోధరం మాట్లాడుతూ నివారణ లేని లూపస్ అనే చర్మ వ్యాధి అని ఇది శరీరాన్ని చికాకు పెడుతుందని చెప్పారు. వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ లూపస్ అనే వ్యాధి దీర్ఘకాలిక వ్యాధి అని దీని వల్ల అలసట, నీరసం, కీళ్ళలో వాపు తరచూ తలనొప్పి వంటివి ఈ వ్యాధి లక్షణాలు అన్నారు. డాక్టర్ రెడ్డెప్ప మాట్లాడుతూ ప్రజలు, ప్రధానంగా మహిళలు ఈ వ్యాధిపై అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దామోధరం, డాక్టర్ రెడ్డెప్పకు వినాయక సాగర్ వాకర్స్ క్లబ్ నాయకులు శాలువలు కప్పి మెమోంటోలతో ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణ ప్రసాద్‌తో వినాయక సాగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సుబ్రమణ్యంరాజు, గౌరవ అధ్యక్షులు రామస్వామి, కార్యదర్శి లాయర్ చంద్రయ్య, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు స

క్రీడాకారులకు క్రమశిక్షణ, వ్యాయామం తప్పనిసరి

- నెల్లూరు డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి

గూడూరు, మే 11, ప్రభాతవార్త

తప్ప క్రీడాకారులకు క్రమశిక్షణ వ్యాయామం తప్పనిసరిగా ఉండాలని క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని నెల్లూరు డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణంలో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో సబ్ సెంటర్ నందు నెల్లూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్, అల్లూరు ఆదిశేషారెడ్డి క్రీడా ట్రస్ట్ సహకారంతో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపును అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులకు వ్యాయామం తప్పనిసరిగా ఉండాలని క్రమశిక్షణ కూడా ముఖ్యమని అన్నారు. క్రికెట్ ద్వారా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని నెల రోజుల పాటు కోచింగ్ క్యాంపులో శిక్షణ పొందిన తర్వాత క్రికెట్ నిరంతరం ప్రాక్టీస్ చేస్తూ ఉండాలని సూచించారు రాష్ట్రంలోనే గూడూరు కోచింగ్ క్యాంపులకు ప్రత్యేక గుర్తింపు ఉందని క్రీడాకారులు శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి,జనార్దన్ రెడ్డి , ముని గిరీష్, అనిల్, నాగేశ్వరరావు, మస్తాన్, లవ కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

నరసింహ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన టిటిడి మాజీ చైర్మన్ కృష్ణమూర్తి, ఎమ్మెల్యే కురుగొండ్ల

బాలాయపల్లి, మే 11, ప్రభాతవార్త

మండలంలోని అలిమిలి గ్రామం కనుమూరి కొండపైవలసి ఉన్న లక్ష్మి నరసింహ స్వామి జయంతి సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, తిరుమల తిరుపతి దేవస్థానంలో మాజీ చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి ఆలయం మర్యాదలతో ఎమ్మెల్యే టీటీడీ మాజీ చైర్మన్‌లకు స్వాగతం పలికారు. నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఆలయాల్లో ఘనంగా నరసింహస్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

ప్రభుత్వ కార్యాలయానికి తాళాలు ఉండవా!

- వెలుగు కార్యాలయంలో కుక్కలు విశ్రాంతి

వాకాడు, మే 11, ప్రభాతవార్త

వాకాడులోని వెలుగు కార్యాలయం (మహిళ సమాఖ్య కార్యాలయం) గత రెండు రోజులుగా శనివారం ఆదివారం సెలవు కావడంతో కార్యాలయం తాళాలు వేయిక బహిరంగంగా తలుపులు తెలుసుకొని ఉండడంతో కుక్కలు కార్యాలయంలోని గదులలో విశ్రాంతి తీసుకుంటున్నాయి. వివరాలు మేరకు రెండవ శనివారం ఆదివారం సెలవు కావడంతో శుక్రవారం సాయంత్రం హడావుడిగా విధులు ముగించుకుని ఎవరికి వారు వెళ్లిపోయినట్లు ఉన్నారు. లేదా ఇన్చార్జి ఏపిఎం నిర్లక్ష్యంగా వదిలేశారా అన్న విషయం తెలియ రాలేదు, ముఖ్యంగా వెలుగు కార్యాలయంలోని కంప్యూటర్ సిస్టమ్స్, రికార్డులు, ఫర్నిచర్స్ ఉన్నాయని కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న విషయం తెలుస్తుంది ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇన్చార్జి ఏపి ఎం పై చర్యలు తీసుకోవాలని వ్యక్తం చేస్తున్నారు.

ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం విజయవంతం

- బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు

వెంకటగిరి, మే 11, ప్రభాతవార్త

పాకిస్తాన్ పై భారతదేశం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం విజయవంతమైనట్లు బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. పోలేరమ్మ గుడిలో ఆయన భారత సైనికులు క్షేమంగా ఉండాలని పూజలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉగ్రవాదులను తుదిముట్టించడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులను ఇప్పటికే తరిమికొట్టినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీటుగా మన సైన్యాన్ని రంగాల్లో దించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కృష్ణమూర్తి, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాపు బలిజ సంక్షేమ సంఘం ద్వారా విరివిగా సేవా కార్యక్రమాలు



వెంకటగిరి, మే 11, ప్రభాతవార్త

కాపు బలిజ సంక్షేమ సంఘం ద్వారా విలువగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ట్రస్ట్ చైర్మన్ తోట కృష్ణయ్య తెలిపారు. పట్టణంలోని శ్రీకృష్ణదేవ రాయ కాపు బలిజ తెలగ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో చింతకాయల మహేష్ కుమార్ సౌజన్యంతో మజ్జిగ చలివేంద్ర కార్యక్రమం త్రిభుని సెంటర్ నందు ప్రారంభించబడినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో పాదుచారులకు ఇబ్బంది లేకుండా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గొల్లగుంట రాము,మహేష్, తిరుపాల్, ప్రసాద్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, మల్లు రవీంద్ర, అపర్ణ, బాబు, మురళి, రాజా, కుప్పయ్య, మారేళ్ళ రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభ ప్రోత్సాహక బహుమతులు

గూడూరు, మే 11, ప్రభాతవార్త

గూడూర్ (దూదేకుల) గుడూరు మండల అధ్యక్షులు షేక్ చాంద్ భాయ్, కమిటీ వారితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2024 - 2025వ విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన నూరుభాషా విద్యార్థిని, విద్యార్థులకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యా దవ్ సహకారంతో బిఎంఆర్‌చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రోత్సాహక బహుమతుల కార్యక్రమం నిర్వహించబడునని తెలియజేసారు. గుడూరు మండలం, గుడూరు డివిజన్ పరిధిలో పదవతరగతిలో 500 మార్కులు, ఇంటర్మీడియట్‌లో 900లకు పైబడిన నూరుభాషా విద్యార్థిని విద్యార్థులు వారి మార్క్‌ల లిస్ట్, క్యాస్ట్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ వివరాలను గూడూరు మండలంకు సంబంధించి మండల అధ్యక్షులు షేక్ చాంద్ భాయ్ 9347701154 నంబర్‌కు మే నెల 30వ తేదీ లోపు అందచేయాలన్నారు. వచ్చిన అప్లికేషన్‌లను పరిశీలించి తదుపరి ప్రతిభ ప్రోత్సాహక బహుమతుల తేదీని అందరికీ తెలియచేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్, జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా ,ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ దిల్షాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్, గూడూరు అధ్యక్షులు షేక్ చాంద్ బాషా, సెక్రటరీ, చాంద్ భాషా, నజీర్ భాయ్, కోశాధికారి షేక్ జిలానీ, జిల్లా యూత్ నాయకులు షరీఫ్ పాల్గొన్నారు.

తిరుచానూరులో పూర్వ విద్యార్థుల కలయిక

తిరుచానూరు, మే 11, ప్రభాతవార్త : తిరుచానూరులో 23 సంవత్సరాల తర్వాత పూర్వపు విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం పండుగ వాతావరణంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 2001 - 2002 సంవత్సరంలో పదో తరగతి అభ్యసించిన పూర్వపు విద్యార్థులు తమ పాఠశాల అయిన తిరుచానూరు జిల్లా పరిషత్తు పాఠశాలలో ఒకరినొకరు కలుసుకుని తమ ఆలోచనలను,ఆనందాలను పంచుకున్నారు. కేవలం విద్యార్థులే కాకుండా వారికి పాఠాలు నేర్పిన గురువులను ఆహ్వానించి తగిన విధంగా సత్కరించారు. పాత మిత్రులు వివిధ రంగాల్లో వివిధ హోదాల్లో ఉన్నప్పటికీ అందరూ కలిసి విందు భోజనం చేశారు. తర్వాత ఒకరితో ఒకరు కరచాలనం చేస్తూ చరవాణి నెంబర్లను స్వీకరించారు. చివరిగా ఉపాధ్యాయుల వద్ద ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మురళి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మునికృష్ణమాచారి, రఘురాం, తులసిరామ్, ఉపాధ్యాయురాలు హంస

మాజీ మంత్రి విడుదల రజని పట్ల పోలీసుల తీరు అమానుషం

- వైసిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బివి

చిట్టమూరు, మే 11 ప్రభాతవార్త

మాజీ మంత్రి విడుదల రజిని పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అమానుషమని బీసీ సెల్ వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిట్టమూరు మండల ఉపాధ్యక్షులు బివి రమణయ్య మండిపడ్డారు. ఆదివారం తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గ చిట్టమూరు మండల కేంద్రమైన చిట్టమూరు గ్రామంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక వైసీపీ నేతలతో కలిసి బీవీ మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు విడుదల రజిని తన చిలకలూరిపేట నియోజకవర్గంలో ఒక కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లారని. పరామర్శ అనంతరం ఆమె వెనుతిరుగుతుంటే చిలకలూరిపేట రూరల్ సీఐ ఆమె పట్ల అనుచితంగా వ్యవహరించిన తీరును తప్పుపట్టారు. అధికార తెలుగుదేశం పార్టీ దళితులు, వెనుకబడిన తరగతులు , మహిళల పట్ల కక్షపూరితంగా వ్యవహరించడం తగదన్నారు. సీనియర్ నాయకులు సురేష్, మాజీ సర్పంచ్ తేరువాయి మణి, పుట్ట బాబు, అక్కిం మునెయ్య, యువ నాయకులు ఆశ మధు, బద్దిగ శ్రీనివాసులు, పామల మణికుమార్, నెల్లిపూడి రమణయ్య, బద్దిగ వెంకటేశ్వర్లు మరియు మొగిలి వంశీకృష్ణ పాల్గొన్నారు.

శ్రీకంటి రామ్మోహన్ రావు సేవలు ఎనలేనిది

గూడూరు, మే 11, ప్రభాతవార్త

గూడూరు పట్టణం, పరిసర ప్రాంతాల్లో సొంత నిధులతో పాఠశాలలు, వైద్యశాలను నిర్మించి అనేక సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు సహాయం చేస్తున్న మహోన్నతమైన వ్యక్తి శ్రీకంటి రామ్మోహనరావు అని రోటరీ వెస్ట్ క్లబ్ అధ్యక్షులు నాసిన నాగులు, సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డిలు పేర్కొన్నారు. శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ శ్రీకంటి రామ్మోహన్ రావు జన్మదినం సందర్భంగా మాలవ్యనగర్ సెంటర్లో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి, పేదలకు అందజేశారు. గూడూరు రెండవ పట్టణంలోని మాళవ్యనగర్ సెంటర్లో ఆదివారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్,ప్రముఖ ఆడిటర్, సీనియర్ రొటీరియన్ శ్రీకంటి రామ్మోహన్ రావు జన్మదినం సందర్భంగా మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి పేద ప్రజలకు అందజేశారు. అనంతరం వారి నివాసంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. రోటరీ క్లబ్ సభ్యులు, ఆయన అభిమానులు శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రోటరీ వెస్ట్ క్లబ్ కార్యదర్శి చోళవరం గిరిబాబు, ఏజీ వాసు గౌడ్, బండి ధనుంజయ రెడ్డి, దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి, కందటి రాఘవరెడ్డి, నాగరాజు రెడ్డి, మంది మందిపాటి వాసు, శేగు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

20న జరిగే సమ్మె జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు చంగయ్య

వెంకటగిరి, మే 11, ప్రభాతవార్త

20వ తేదీ జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చంగయ్య తెలిపారు. ఆదివారం సిఐటియు ఆఫీసు వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ మే 20వ తేదీ దేశవ్యాప్తంగా లేబర్ కోడ్స్ రద్దు కోసం జరుగుతున్న సమ్మెలో జిల్లా వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో అతిపెద్ద స్కాం కాంట్రాక్ట్ వ్యవస్థేనని అన్నారు. మే 20వ తేది జరుగు జాతీయ సమ్మెలో ప్రభుత్వ ఉద్యోగులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. లేబర్ కోడ్స్ రద్దు కోసం, కాంట్రాక్ట్ వ్యవస్థ రద్దు కోసం, పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలు అమలు కోసం కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమ్మె జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు పెంచలయ్య, సుబ్బయ్య, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, గోపాల్, కృష్ణమ్మ, మాధురి, ఇందిరమ్మ పాల్గొన్నారు.

వైభవంగా గంగమ్మ తల్లి గ్రామోత్సవం

కోట, మే 11 ప్రభాతవార్త

కోట మండలం వెంకన్నపాలెం గ్రామం లో గత రెండురోజులు నుంచి గంగమ్మ జాతర సందడి కొనసాగుతోంది. ఆది వారం భక్తులు కోటమ్మ ఆలయ ప్రాం గణంలో ఉన్న గంగమ్మ గుడి వద్ద ఎదురు పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామదేవతకు బెల్లం పొంగలి నైవేద్యం సమర్పించారు. పంబలోళ్లు గంగమ్మ తల్లి కథను వివరించారు. భక్తులు ఆలకించారు. తప్పెట్లు తాళాలు మంగళ వాయిద్యాలు బాణాసంచా వేడుకలతో గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం కొనసాగింది. గ్రామోత్స వాన్ని తిలకించేందుకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలి రావడంతో వెంకన్నపాలెంలో సందడి నెలకొంది. జాతరలో గ్రామ సర్పంచ్ మధు యాదవ్, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి మూడురోజులు పాటు వేనాడులో సూర్య పూజలు

తడ, మే 11 ప్రభాతవార్త

చిత్ర పౌర్ణమి సందర్భంగా తడ మండలం వేనాడు దీవిలో సోమవారం నుంచి మూడురోజులు సూర్య పూజలు జరగనున్నాయి. ఇక్కడ చారిత్రక ఆలయం శ్రీరంగపెరుమాళ్ పాదాల నుంచి ముఖం వరకు సూర్య కిరణాలు ప్రసరించే విధంగా అప్పట్లోనే అత్యంత నేర్పుతో ఈ ఆలయం మూల విగ్రహాన్ని రూపొందించారు. ఇదే కాంపౌండ్‌లో శ్రీశృంగీశ్వరస్వామి ఆలయం కూడా ఉంది. దేశంలో శివకేశవులు ఒకేచోట కొలువుతీరిన ఆలయాల్లో వేనాడు శ్రీశృంగీశ్వర శ్రీరంగపెరుమాళ్ ఆలయం కూడా ఒకటి. మూడురోజులు నిర్వహించే సూర్య పూజలకు వేనాడు దీవితో పాటు సమీపంలోని పులికాట్ దీవులు, పలు గ్రామాలు, శ్రీహరికోట ఉద్యోగులు కూడా హాజరై ఆ అపూర్వ ఘట్టాన్ని తిలకిస్తారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఈ సూర్య పూజలను నిర్వహిస్తున్నారు.

వృద్ధాశ్రమంలో చీరలు పంపిణీ

సూళ్లూరుపేట, మే 11 ప్రభాతవార్త

మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతులు మీదుగా ఆదివారం మన్నేముత్తేరిలోని శ్రీసాయిసేవా వృద్ధాశ్రమంలో వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృత్వ దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని సూచించారు. జన్మనిచ్చిన తల్లిని గౌరవిస్తే మనకు మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధ మహిళలు అనాథలు కాదని, వారికి ప్రతిబిడ్డ అండగా ఉంటారని, వారికి చేయూతనిచ్చేందుకు మనసుగల ప్రతి బిడ్డా ముందుకు రావాలని కోరారు. అనంతరం ఆమె వృద్ధులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, ఆకుతోట రమేష్, కొమరంజేసి శ్రీధర్, కొండలరావు, జనసేన, బిజెపికి చెందిన నేతలు పాల్గొన్నారు.

వాకాటి ఇంట విషాదం

- పినతల్లి చంద్రవదనమ్మ మృతి

వాకాటి చంద్రవదనమ్మ (ఫైల్‌ఫొటో)

తడ, మే 11 ప్రభాతవార్త

తడ మండలం చేనిగుంటకు చెందిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి ఇంట విషాదం చోటుచేసుకుంది. ఆయన పినతల్లి చంద్రవదనమ్మ ఆదివారం మృతిచెందారు. సోమవారం మధ్యాహ్నం చేనిగుంట గ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తామని వాకాటి నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో వాకాటి తల్లి బుజ్జమ్మ సర్పంచ్‌గా ఉన్నారు.ఆమెతో పాటు సోదరుడు చంద్రారెడ్డిని పలువురు పరామర్శించారు. హైదరాబాద్ నుంచి చంద్రవదనమ్మ పార్థివదేహాన్ని చేనిగుంటకు తరలించనున్నట్లు తెలిసింది.

అన్నపూర్ణ దేవి విగ్రహం తొలగించి భూకబ్జా చేసినట్లు కలెక్టర్ ఫిర్యాదు

వెంకటగిరి, మే 11, ప్రభాతవార్త

పట్టణంలోని బంగారు పేట వద్ద ఉన్న అన్నపూర్ణాదేవి విగ్రహాన్ని కొందరు ధ్వంసం చేసి అక్కడున్న స్థలాన్ని కబ్జా చేశారని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వ ర్‌కు ఫిర్యాదు చేశారు. ఎన్నో సంవత్సరాల నుండి అన్నపూర్ణ దేవి అమ్మ వారి విగ్రహం వద్ద స్థానికులు పూజలు చేస్తున్నారని, ఈ విగ్రహాన్ని కొందరు ధ్వంసం చేసి దూరంగా పారివేసినట్లు స్థానికులు రాంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. అ మ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసింది గాక అక్కడ ఉన్న స్థలాన్ని కబ్జా చేశారని తెలిపారు. స్థానికుల సమా చారం మేరకు జిల్లా కలెక్టరుకు రాంకుమార్ రెడ్డి ఫిర్యాదు చేశారు. కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

వ్యాను ఢీకొని మహిళ మృతి

కాణిపాకం, మే 11 ప్రభాతవార్త:

ఆలయ దర్శనార్థం భర్తతో కలసి వచ్చిన మహిళను వెనుకవైపు నుండి వ్యాను ఢీకొనడంతో తీవ్రగాయాలకు గురై మృతి చెందిన సంఘటన కాణిపాకంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి.తమిళనాడు రాష్ట్రం తిరువళ్ళూరుకు చెందిన రమేష్ తన భార్య సెల్వి(36)తో కలసి ఆదివారం కాణిపాకం ఆలయ దర్శనార్థం వచ్చారు. వీరు ఆలయ వద్దకు మరో కొద్ది నిమిషాల్లో చేరుకునే లోపు స్థానిక బస్టాండు వద్ద సీఎన్‌సీ కంపెనీకి చెందిన వ్యాను ఆలయం వద్ద పూజ కోసం వస్తూ వెనుకవైపు నుండి సెల్విని ఢీకొంది. దీనితో ఆమె తీవ్రగాయాలు కావడంతో వెంటనే చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈమేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అంకాళమ్మకు టిడిపి నేతల సారె

తిరుపతి(రవాణ),మే 11ప్రభాతవార్త:

తిరుపతి గ్రామదేవతల అక్క చెల్లెలుగా ఉన్న అంకాళమ్మతల్లికి జాతర వేడుకల్లో ఆదివారం ఉదయం టిడిపి నేతలు సారె సమర్పించారు. తిరుపతి ఇన్‌ఛార్జి సుగుణమ్మ, నగర అధ్యక్షుడు వట్టికుంట చిన్నబాబు, శాంతమ్మ, సింధుజ,కిశోర్, తదితరులు కలసి భక్తితో అమ్మవారికి పసుపు,కుంకుమ,పూలు, చీర,రవికె, పండ్లు తదితర సారెను భక్తితో తీసుకువచ్చి అందరినీ చల్లంగా చూడమ్మ అంటూ ప్రార్థించారు.

అంజేరమ్మ ఆలయంలో ఘనంగా కుంభాభిషేకం

వడమాలపేట, మే 11 ప్రభాతవార్త:

వడమాలపేట మండలంలోని ఎస్వీ పురంలో నూతనంగా నిర్మించిన అంజేరమ్మ ఆలయంలో ఆదివారం ఘనంగా కుంభాభిషేకం మహోత్సవం జరిగింది.వేద పండితులు వేదమంత్రాల నడుమ ఘనంగా విగ్రహ ప్రతిష్ట, హోమాలు నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో అమ్మవారిని 108 కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, మాజీ మంత్రి రోజా, నాయకులుధనంజయలునాయుడు, హేమాద్రి యాదవ్, వెంకటయ్య, హేమావతి, ఉపేంద్ర, శంకర్‌రాజు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

తుమ్మలగుంట అభివృద్ధిలో గ్రామస్తుల శ్రమ కూడా ఉంది

మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

తిరుపతిరూరల్, మే11 ప్రభాతవార్త:

తుమ్మలగుంట అభివృద్ధిలో తన శ్రమతో పాటు గ్రామస్తుల శ్రమ కూడా ఉందని, అభివృద్ధికి అడ్డుపడితే సహించే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్పష్టం చేసారు. తుమ్మలగుంటను అన్ని విధాల అభివృద్ధి చేసి, రాష్ట్ర ముఖచిత్రంలో ప్రముఖ స్టేడియంగా కెవిఎస్‌ను తీర్చిది ద్దడం జరిగిందని తెలిపారు. ఆదివారం తుమ్మలగుంట కెవిఎస్ పార్కులో తుమ్మలగుంట ప్రజలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తుమ్మలగుంట గ్రామ అభివృద్ధిలోను, కెవిఎస్ పార్కు అభివృద్ధిలోను ప్రభుత్వ సహకారంతో పాటు ప్రజల సహకారం ఉండటం వల్లే అభివృద్ధి చేయగలిగామని తెలిపారు. జడ్పిటిసిఆ, తుడ చైర్మెన్, ఎమ్మెల్యేగా మాతృభూమి తుమ్మలగుంటను ఏనాడు విస్మరించలేదని తెలిపారు. రాష్ట్రంలో వైజాగ్ తర్వాత అతిపెద్ద గ్రౌండ్ కెవిఎస్‌లోనే ఉందన్నారు. కెవిఎస్‌లో 16 రకాల క్రీడలు ఆడే విధంగా పార్కును తీర్చిదిద్దడం జరిగిందన్నారు. జాతి సమైక్యతను చాటి చెప్పేలా 133 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. తుమ్మలగుంట గ్రౌండ్‌ను ఆక్రమణ చేస్తే అడ్డుకునేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు. .

శాంతిపురం జడ్పీటిసి, సహా ఇద్దరు వైఎస్సార్సీనుంచి తొలగింపు

కుప్పం,మే 11 ప్రభాతవార్త

వైఎసా ్సర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు విరుద్ధంగా ప్రవరిస్తున్న శాంతిపురం జడ్పీటిసి శ్రీనివాసులుతో సహా కుప్పం మండలం వసనాడు మాజీ సర్పంచ్ మురళి, శాంతిపురం మండలం మొరసనపల్లికి చెందిన నీలమ్మలను వైకాపా నుంచి తొలగిస్తున్నట్లు ఎమ్మెల్సీ, కుప్పం వైకాపా ఇన్‌చార్జ్ భరత్ ఓ ప్రకటనలో తెలిపారు. వీరిపై వచ్చిన అభియోగాలు నిజమని ధృవీకరిస్తూ క్రమశిక్షణ కమిటీ నిర్ధారించడంతో పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు వీరిని పార్టీనుంచి తొలగించడంతో పాటు వారి యొక్క సభ్యత్వాలు సైతం రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఇకపై వారికి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

వరసిద్ధుని సన్నిధిలో ఎస్సీ కమీషన్ సభ్యులు

కాణిపాకం, మే 11 ప్రభాతవార్త:

రాష్ట్ర ఎస్సీ కమీషన్ సభ్యులు వడ్డేపల్లె రామచంద్రన్ ఆదివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారి వెంట ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ కోదండపాణి,ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హంసవాహనంపై ఊరేగిన పరమశివుడు

చౌడేపల్లి, మే 22 ప్రభాతవార్త

స్థానిక మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో జరగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ప్రసన్న పార్వతీ సమేత మృత్యుంజయేశ్వరుడు హంసవాహనంపై ఊరేగాడు. వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివారి విశేషాభిషేకం, అలంకరణ గావించారు. ధ్వజా అవరోహణము అనంతరం ఉత్సవ విగ్రహాలను హంసపై వుంచి పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. బ్రాహ్మణ కులస్థులు వాహనానికి ఉభయదారులుగా వ్యవహరించారు.

భారత్‌లోశాంతి కోసం సుదర్శన హోమం



శ్రీకాళహ